RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 254 శుక్రవారం, జనవరి 30 2026, పేజీలు - 8 వెల : 3/-




## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

# కేసీఆర్‌కు సిట్ నోటీసులు



**హైదరాబాద్ :** ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 65 ఏళ్ల వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని తెలి పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే కేటీఆర్, హరీశ్‌రావు, సంతోశ్ రావులను ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటికే విచారిం చిన విషయం విదితమే.ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం : రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తును వేగవతం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీసు అధికారులను అరెస్ట్ చేయగా, ప్రభాకర్ రావును సైతం పలుమార్లు ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించింది. ఈ కేసులో చిన్న చిన్న గ్యాప్స్?ను కూడా ఫిల్ చేస్తూ సీపీ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ ముందుకు వెళ్తోంది. ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు విచారణ కస్టోడి యల్ విచారణ ఆధారంగా కీలక సమాచారాన్ని సేకరించింది. ఇప్పటికే ట్యాపింగ్ బాధితులుగా ఉన్న మొత్తం 618 మందిని దాదాపు అందరి స్టేట్మెంట్‌ను రికార్డ్ చేసిన సిట్ అధికారులు, ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ తర్వాత మరికొంతమందిని పిలిచి విచారిస్తున్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఇచ్చిన ఫిర్యాదు ఆధా రంగా 2024 మార్చి 10న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైంది. అప్పటి నుంచి ఈ కేసు అనేక కీలక మలుపులు తిరుగుతూ, అక్రమ నిఘాకు సంబంధించిన తీవ్ర మైన ఆరోపణలను వెలుగులోకి తెచ్చింది. వీసీ సజ్జనార్ నాయకత్వంలో మరో సిట్ ఏర్పాటు చేసిన తర్వాత దర్యాప్తు మరింత వేగవంతమైంది. దీని తర్వాత, సిట్ ఇటీవల ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్‌లను విచారించింది. వారి వాంగ్మూలాలను నమోదు చేయడంతో పాటు, విచారణ ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీశారు.అనేక వాంగ్మూలాల్లో కేసీఆర్ పేరు వెలుగులోకి రావడంతో, ఇప్పుడు ఆయనకు నోటీసులు జారీ చేయాలని సిట్ నిర్ణయించినట్లు వర్గాలు తెలిపాయి. రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ పాత్ర గురించి ప్రస్తావించినట్లు ఆరోపణలు వచ్చాయి. భుజంగ రావు కూడా ప్రభాకర్ రావు నియామకం గురించి ప్రస్తావిస్తూ కేసీఆర్ పేరు చెప్పినట్లు సమాచారం. ఈ కేసులో పాలుపంచుకున్న సీనియర్ అధికారులు సంబంధిత కాలంలో మాజీ ముఖ్యమంత్రి అధికారిక నివాసమైన ప్రగతి భవన్‌ను తరచుగా సందర్శించారని భుజంగ రావు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ వాంగ్మూలాలు మరియు వాటికి మద్దతుగా లభించిన ఆధారాల ఆధారంగా సిట్ తన దర్యాప్తును ముందుకు తీసుకెళుతుందని భావిస్తున్నారు. కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడంతో దర్యాప్తు కీలక దశలోకి ప్రవేశించింది మరియు రాబోయే రోజుల్లో ఇది మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఇటీవలే కేటీఆర్‌ను లోతుగా విచారించిన సిట్ : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్?ను ఇటీవల ప్రత్యేక దర్యాప్తు బృందం లోతుగా విచారించింది. ఆయనను పలు అంశాలపై అధికారులు ప్రశ్నించినట్టు తెలిసింది. పార్టీకి ఎలక్టోరల్ బాండ్లు, విరాళాలు సమకూర్చిన వారిలో పలువురు వ్యాపారుల మొబైల్స్? నిఘాలో ఉన్నట్లుగా సిట్?కు ఆధారాలు లభించాయి. ఈ నేపథ్యంలోనే అధికారులు పలు ప్రశ్నలు అడిగినట్లుగా తెలిసింది. ఆయా ఫోన్? నెంబర్లతో ఉన్న జాబితాను కేటీఆర్? ముందు ఉంచి విచారించినట్లు సమాచారం. అలాగే ఫోన్? ట్యాపింగ్? ద్వారా తమను బెదిరించి బీఆర్?ఎస్?కు ఎలక్టోరల్? బాండ్లు సమకూర్చేవిధంగా చేశారంటూ కొంతమంది వ్యాపారులు ఇచ్చిన ఫిర్యాదులపై ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని కేటీఆర్ సమాధానం ఇచ్చారు. వ్యాపారులు తమకు స్వచ్ఛందంగానే విరాళాలను ఇచ్చారని చెప్పినట్లు సమాచారం.

## పార్టీ మార్పు ప్రచారం రాహుల్‌తో

# శశిథరూర్ భేటీ



**న్యూఢిల్లీ, జనవరి 29:** కేంద్రంలోని బీజేపీ అగ్రనేతలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారంటూ కేంద్ర మాజీ మంత్రి, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇప్పటికే విమర్శలు గుప్పిస్తున్నారు. అంతేకాదు.. ఆయనపై ప్రధాని మోదీ స్వయంగా ప్రశంసలు సైతం కురిపించారు. రేపు మాపో ఆయన బీజేపీ కండువా కప్పుకోనున్నారనే ప్రచారమూ జోరందుకుంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లికార్జున ఖర్గేతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో శశిథరూర్ సమావే శమయ్యారు. దాదాపు అరగంట పాటు వారితో ఈ భేటీ కొనసాగింది.గతేడాది పహల్గాం ఉగ్రదాడి అనంతరం కేంద్రం.. పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థల లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. దీంతో మోదీ ప్రభుత్వంపై శశిథరూర్ ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాల్సి వచ్చిందంటూ ప్రపంచంలోని వివిధ దేశాలకు తెలియజేయాలని కేంద్రం నిర్ణయించింది. అందుకు ఎంపీలతో కూడిన పలు ప్రతినిధి బృందాలను ఆయా దేశాలకు పంపాలని భావించింది. ఆ బృందంలో సభ్యులుగా మీ పార్టీ ఎంపీలను ఎంపిక చేసి జాబితా ఇవ్వాలంటూ కాంగ్రెస్‌కు సూచించింది. పలువురు ఎంపీలతో కూడిన జాబితాను కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ అందించింది.ఆ జాబితాలో శశిథరూర్ పేరును కాంగ్రెస్ పార్టీ చేర్చలేదు. కానీ ఒక ప్రతినిధి బృందంలో శశిథరూర్ పేరును కేంద్రం చేర్చింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనను ఎలా ఎంపిక చేస్తారంటూ కేంద్రం వైఖరిని ఆ పార్టీ నిలదీసింది. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో శశిథరూర్ పాత్ర దాదాపుగా బలహీనంగా మారింది. బీజేపీలోకి శశిథ రూర్ వెళ్లిపోతున్నారంటూ ఒక ప్రచారం సైతం ఊపందుకొంది. అలాంటి వేళ పార్టీ అగ్రనేతలు రాహుల్, మల్లికార్జున ఖర్గేతో శశిథరూర్ సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే ఈ భేటీలో పార్టీ మార్పుపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో వారిద్దరికి ఎంపీ శశిథరూర్ వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచనల వ్యాఖ్యలు

# మా బాస్ కేసీఆర్ అంటూ



**మల్కాజిగిరి :** బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వెళ్లి బీజేపీలో చేరారు. గత ఎన్నికల్లో ఈటల మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం బీజేపీలో ఉన్న ఈటల తాజాగా మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మా బాస్ కేసీఆర్ అంటూ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.తాజాగా ఈటల రాజేందర్ మల్కాజిగిరి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు కులం, మతం లేదని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తనకు పదవి ఇవ్వలేదని.. జనాలే తనను అక్కున చేర్చుకున్నారని.. వారి వల్లే తనకు ఈ పదవి వచ్చిందని తెలిపారు.తనతో ఉంటే లాభం తప్ప నష్టం ఉండదన్నారు. నియోజకవర్గంలో చేపట్టే పనులన్నింటికీ.. కేంద్రం నుంచి నిధులను మంజూరు చేయించే ప్రయత్నం చేస్తాను అన్నారు. ఈ క్రమంలో మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి బాస్ అదే మా బాస్ కేసీఆర్ అంటూ ఈటల ప్రస్తావించగానే.. సభలో ఒక్కసారిగా జై కేసీఆర్.. జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు. ఈటల వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీశాయి.ఇదిలా ఉంటే మల్కాజిగిరి ప్రాంతవాసులను ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పెడుతున్న ట్రాఫిక్ సమస్యలను తీర్చడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ ప్రాంతంలో ఆర్‌యూబీ, ఎల్‌హెచ్‌ఎస్‌ల నిర్మాణానికి ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు. రూ. 80 కోట్ల వ్యయంతో వీటిని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల కోసం దక్షిణ మధ్య రైల్వే నిధులు సమకూరుస్తుంది. రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఈటల రాజేందర్ ప్రకటించారు. ఇవి అందుబాటులోకి వస్తే.. రోడ్డు క్రాసింగ్‌ల వద్ద గంటల కొద్దీ వేచి చూడాల్సిన అవసరం లేదు, ప్రమాదాలు జరిగే అవకాశాలు తగ్గుతాయంటున్నారు. ఈ పనులు ప్రారంభించడంతో మల్కాజిగిరి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రపంచానికి భారత్ ఆశాకిరణం


## ఈయూతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం శుభసూచికం



**న్యూ ఢిల్లీ :** భారత్– యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ఆకాంక్షల భారత్‌కు, ఆశావహ యువతకు, ఆత్మనిర్భర్ భారత్‌కు స్వేచ్ఛా వాణిజ్యమని వ్యాఖ్యానించారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఒప్పందం భారత్‌ను మరింత ఆత్మవిశ్వాసం గల, పోటీ సామర్థ్యం ఉన్న, ఉత్పాదక దేశంగా మార్చే కీలక అడుగు అని తెలిపారు. శుభసూచికమని కూడా అన్నారు.భారత తయారీ రంగానికి ఆ ఒప్పందం గొప్ప అవకా శమని ప్రధాని మోదీ అన్నారు. ముఖ్యంగా దేశీయ తయారీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సామర్థ్యాలను పెంచుకుంటార ని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ద్వారా భారత పరిశ్రమలకు ప్రపంచ మార్కెట్లలో మరింత స్థానం దక్కుతుందని, ఇది భారత్‌కు కొత్త శక్తినిస్తుందని చెప్పారు.ప్రపంచానికి భారత్ ఆశాకిరణం భారత ప్రజాస్వామ్యం, జనాభా శక్తి (డెమోక్రసీ డెమోగ్రఫీ) ప్రస్తుతం ప్రపంచానికి ఆశాకిరణంగా మారాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన ఆయన, ఇక్కడి నుంచి ప్రపంచానికి భారత్ సామర్థ్యం, ప్రజాస్వామ్యంపై నిబద్ధత స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న సమయంలో అడ్డంకులు సృష్టించడం కాదని, పరిష్కారాలపై దృష్టి పెట్టాల్సిన సమయమిదని ప్రధాని సూచించారు. “ఇది అడ్డంకుల సమయం కాదు, పరిష్కారాల సమయం. చివరి వ్యక్తికి లబ్ధి చేర్చే దిశగా మనం ముందుకెళ్లాలి” అంటూ ఎంపీలకు పిలుపునిచ్చారు.అడ్డంకులు కాదు– పరిష్కారాలే ప్రధానంప్రజాస్వామ్యం లో భిన్నాభిప్రాయాలు సహజమని, అయినప్పటికీ దేశ హితమే అందరి లక్ష్యంగా ఉండాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు ఫైళ్లకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లోకి వెళ్లాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఈ దిశగా రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ వేగంగా దూసుకె ళ్తోందని పేర్కొన్నారు. బడ్జెట్‌పై దేశం మొత్తం దృష్టి సారించిందని ప్రధాని అన్నారు. అయితే ఈ ప్రభుత్వ అసలు గుర్తింపు రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ అని తెలిపారు. వేగవంతమైన సంస్కరణలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఎంపీల సహకారంతో రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ మరింత వేగం పుంజుకుందని వ్యాఖ్యానించారు. త్రైమాసికం చాలా పాజిటివ్‌గా ప్రారంభమైందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షించే కేంద్రంగా మారిందన్నారు. ఈ త్రైమాసికం ప్రారంభంలోనే భారత్‌--ఈయూ మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కుదరడం, భారత యువత భవిష్యత్తు ఎంత ఉజ్వలంగా ఉందో చూపిస్తోందని చెప్పారు.

## కేసీఆర్‌కి సిట్ నోటీసులు

### మహేశ్ గౌడ్ రియాక్షన్



**హైదరాబాద్:** మాజీ సీఎం కేసీఆర్‌కి సిట్ నోటీసులపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కేసీఆర్‌కి నోటీసులు ఇవ్వడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. ఆనాడు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదని తేల్చిచెప్పారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలు లేకుండా అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎవరు భాగస్వామ్యులో తేలాల్సి ఉందని పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ విషయంలో పారదర్శక విచారణ జరగాలని కోరారు. 500కు పైగా ఫోన్ నంబర్లను ట్యాపింగ్ చేశారనే సమాచారం ఉందని చెప్పుకొచ్చారు. జరిగిన వాస్తవాలు తెలుసుకోవడానికి సిట్ ఎవరికైనా నోటీసులు ఇవ్వొచ్చని స్పష్టం చేశారు. సిట్ సంపూర్ణ విచారణ జరిగితేనే తెలుస్తుందని.. నిజాలు బయటికి వస్తాయని తెలిపారు. ఈ విషయంలో వాస్తవాలు బయటికి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## వేధింపులకు భయపడం ప్రజలంతా

# కేసీఆర్ వెంటే



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసుల జారీ చేసిన విషయం తెలిసిందే. సిట్ నోటీసులపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందిస్తూ. రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపిత, కోట్లాది మంది ప్రజల ఆరాధ్యుడైన కేసీఆర్‌పై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే అని వ్యాఖ్యానించారు.తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అని మాజీ మంత్రి హరీశ్ రావు కొనియాడారు. అలాంటి మహానేతపై బురదజల్లాలని ప్రయత్నించడం సూర్యునిపై ఉమ్మి వేయడమే అని అన్నారు. పరిపాలనలో చేతకానితనంతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు, సింగరేణి బొగ్గు కుంభకోణం మరకల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ చర్యలు చేస్తున్నారని మండిపడ్డారు. చిల్లర, చౌకబారు రాజకీయాలకు రేవంత్ రెడ్డి పరాకాష్ట అంటూ ఫైర్ అయ్యారు.రాజకీయ వేధింపులతో మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందొచ్చని భావించడం రేవంత్ రెడ్డి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమంటూ మండిపడ్డారు. చరిత్రను సృష్టించినవాడు కేసీఆర్ అయితే, ఆ చరిత్రను మలినం చేయాలని చూస్తున్న చరిత్రహీనుడు రేవంత్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. 'అధికారం, అహంకారం శాశ్వతం కాదు. తెలంగాణ సమాజమంతా కేసీఆర్ వెంటే. ఈ రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదు. ప్రజలే తగిన బుద్ధి చెబుతారు' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు.

## కేసీఆర్‌కు నోటీసులు కక్షసాధింపు

# రాజకీయానికి నిదర్శనం



**హైదరాబాద్:** మాజీ సీఎం కేసీఆర్‌పై విచారణల పేరుతో నోటీసులు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడని, నోటీసులతో చరిత్రను చెరిపేయలేరని కేటీఆర్ వెల్లడించారు.కేటీఆర్ ట్వీట్ ఇదే.'చావు నోట్లో తలబెట్టి.. కేసీఆర్ సచ్చుడో – తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్. సాధించిన తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప విజనరీ కేసీఆర్. అడ్డగోలు హామీలు ఇచ్చి, అబద్ధాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనం' అని కేటీఆర్ అన్నారు.'ఇది విచారణ కాదు.. ఇది ప్రతీకారం. ఇది న్యాయం కాదు.. ఇది రాజకీయ దురుద్దేశం.

## నాంపల్లి అగ్ని ప్రమాదంపై

# హైడ్రా సీరియస్



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఇటీవల బచ్చాస్ ఫర్నిచర్ షాపులో జరిగిన భారీ అగ్నిప్రమాదం తెలంగాణ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఐదుగురు ఇద్దరు చిన్నారులతో సహా సజీవ దహనమయ్యారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్.. మరోసారి ఇలాంటి దుర్ఘటనలు జరుగకుండా చర్యలకు ఉపక్రమించారు.నాంపల్లిలో విస్తృత తనిఖీలు. అగ్నిప్రమాదం నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా సిబ్బంది, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులు రంగంలోకి దిగారు. నాంపల్లి ప్రాంతంలోని పలు ఫర్నిచర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. అగ్నిమాపక నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఎగ్జిట్ మార్గాలను అడ్డుకుంటూ స్టాక్ ఉంచినట్లు గుర్తించారు.కఠిన చర్యలు.భద్రతా ప్రమాణాలు పాటించని కొన్ని షాపులను అధికారులు తక్షణమే సీజ్ చేశారు. సెల్లార్లను పార్కింగ్ కోసం కాకుండా గోదాములుగా వాడుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.ప్రజల కోసం హెల్ప్‌లైన్ నంబర్.అగ్నిప్రమాదాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు హైడ్రా ఒక ప్రత్యేక వాట్సాప్/కంట్రోల్ రూమ్ నంబర్ 9000113667ను అందుబాటులోకి తెచ్చింది.ఏం చేయాలి..?మీ పరిసరాల్లోని వాణిజ్య సముదాయాలు లేదా షాపుల్లో అగ్నిప్రమాదాలకు కారణమయ్యేలా నిబంధనల ఉల్లంఘనలు ఉంటే (ఉదా: మెట్ల దారిలో సామాన్లు పెట్టడం, అగ్నిమాపక పరికరాలు లేకపోవడం), వాటి ఫొటోలు వీడియోలను ఈ నంబర్‌కు(9000113667) పంపించాలని కమిషనర్ రంగనాథ్ సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు.హైడ్రా హెచ్చరికలు, మార్గదర్శకాలు..కమిషనర్ రంగనాథ్ వ్యాపార యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సెల్లార్లను కేవలం పార్కింగ్ కోసం మాత్రమే వాడాలని దిశానిర్దేశం చేశారు. అక్కడ నిప్పు అంటుకునే వస్తువులు లేదా నివాసాలు ఉండకూడదని ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర ద్వారాలు, కారిడార్లు ఎప్పుడూ ఖాళీగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు.

# జిల్లా కేంద్రానికి చేరుకున్న మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. రవి కిరణ్ (ఐ,ఎఫ్ ,ఎస్)





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)**
ఎన్నికల నియమాల్లో భాగంగా మెదక్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి రవి కిరణ్ ఐఎఫ్ఎస్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి రవి కిరణ్ కు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. జిల్లాలో ఎన్నికల తీరును, మున్సిపాలిటీలను, మున్సిపాలిటీలో వార్డుల గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సాధారణ పరిశీలకులు రవి కిరణ్ కు వివరించారు.సాధారణ పరిశీలకులు మెదక్ జిల్లాలోని నాలు మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల సరళిని పరిశీలించనున్నారు.అనంతరం మెదక్ మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# చర్లపల్లి బిఎన్ రెడ్డి నాగర్ లో పర్యటించినా.. కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి బి ఎన్ రెడ్డి నాగర్ లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పర్యటించారు. కాలనీ ల లోనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీ వాసులు వారి స్థానిక యు ఎల్ సి భూముల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాలనీలో శుభకార్యాలు, సమావేశాల కోసం నూతన కమ్యూనిటీ హాల్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.
కాలనీలో నూతన సి సి రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.కాలనీవాసుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్, కార్పొరేటర్ విన్న బొంతు శ్రీదేవి యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రైతులకు భూతగాదాలు లేని మెదక్ జిల్లాగా తీర్చి దిద్దాలి

**-పక్కగా భూమి యొక్క నక్ష,మ్యాప్,హద్దుల నిర్ణయం పటిష్టంగా భూ రికార్డులు**
**- భూమి ఆక్రమణలకు తావు లేకుండా భూ భారతి భూ రీసర్వే కార్యక్రమం**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
జిల్లాను భూ తగాదాలు లేనీ జిల్లాగా తీర్చిదిదలని,ప్రతి భూ కమతానికి సరైన నక్షను,మ్యాప్ ను, హద్దులను నిర్ణయించి, పటిష్టమైన భూ రికార్డులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం కోసం మెదక్ మండలంలోని పైలెట్ గ్రామపంచాయతీ అయిన పాషాపూర్ లో బుధవారం గ్రామసభ నిర్వహించారు.భూ భారతి చట్టం భూముల రీసర్వే కోసం నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..భూ భారతి చట్టం ద్వారా అన్ని భూ సమస్యల పరిష్కారం అవుతుందని తెలిపారు.పాషాపూర్ గ్రామంలో భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం నిర్వహించుకోవడని కి గ్రామ సభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. భూ భారతి భూముల రీసర్వే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులకు పక్కగా భూ హద్దులు, భూమి యొక్క నక్ష, మ్యాప్ లను నిర్ణయించి, పటిష్టమైన భూ రికార్డులను తయారు చేయడమే అని అన్నారు. ప్రతి కమతానికి రీసర్వే చేసి రైతులకు భూ తగాదాలు లేకుండా చూడడమే దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు. డిజిటల్ సర్వే తో హద్దుల నిర్ణయించి ,అక్షాంశ రేఖాంశాలతో సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే తో భూ హద్దులు చెరిగి పోకుండా ఉంటాయని, భూమి ఆక్రమణలకు గురి కాకుండా ఉంటుందన్నారు. ఈ రీసర్వే అనంతరం రైతులు భూమిని ఎక్కడకు వెళ్లిన లేదా విదేశాల్లో సైతం తన భూమిని పరిశీలించుకోవచ్చని తెలిపారు. తర్వాత రోజుల్లో ఈ గ్రామాన్ని నమూనాగా తీసుకొని జిల్లాలోని మరో 23 గ్రామాల్లో భూ భారతి భుముల రీసర్వే చేసి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న భూములాన్ని రీసర్వే చేసి భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్... ప్రజలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పోరాడే వారికే ఓటు

**- బిజెపి పార్టీ నుండి 13వ వార్డు కు నామినేషన్ వేసిన అభ్యర్థి ఆర్.సతీష్ కుమార్ ( నరేష్ కుమార్ ) హర్షం వ్యక్తం చేస్తున్న అభిమానులు**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;**
1997 నుండి నరేష్ కుమార్ ఎన్నో సామాజిక సేవలు చేస్తూ ఉన్నారు. ఉదాహరణకు కార్గిల్ యుద్ధ సైనికులకు విరాళాలు సేకరణ, పురాతన ఆలయాల అభివృద్ధి ఉదాహరణకు చెందిప మరకత శివాలయం. గత ఎనిమిదేళ్ల క్రితం వీరముష్టి సంఘం వాళ్ళు చేసిన మోసానికి బలైన ఎంతోమంది పేద మధ్య తరగతి కుటుంబాల కోసం శంకర్పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఐదు రోజులు నిరాహార దీక్ష చేసిన సంగతి తెలిసిందే. శంకర్ పల్లి లోని ఫాతేపూర్ పూరు బ్రిడ్జిపై ప్రస్తుతం రోడ్డుపను పనులు జరుగుతున్నాయి. అంటే ఆరు నెలల క్రితం సేవా ఫౌండేషన్ సభ్యులతో నరేష్ కుమార్ రోడ్డుపై ధర్నా చేయడం వీడియోలు చేయడం ఆర్డీవో కు ఫిర్యాదు చేసి నిరాహార దీక్ష కు సిద్ధం కావడంతో రోడ్డు పనులు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున పండగ సందర్భంగా గాలిపటాలను ఎగురవేయడం , ఆర్మీ సోల్జర్లకు సన్మానం చేసి విద్యార్థులకు దేశభక్తి పై అవగాహన కల్పిస్తున్నారు. శంకర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడంతో గ్రామపంచాయతీ చరిత్రలోనే ఆసుపత్రి ముందు నిరాహార దీక్ష చేసిన మొట్టమొదటి నాయకుడు ఆర్ నరేష్ కుమార్. అలాగే శంకర్పల్లి నుండి సంగారెడ్డి వరకు డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు వేయించారు. శంకర్ పల్లి లో ప్రమాదాలు జరిగినా సమస్యలు వచ్చినా బాధితులు నరేష్ కుమార్ కు ఫోన్ చేయడమే ఆలస్యం పరుగు పరుగున వెళ్లి అండగా నిలిచి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ముందుకు పోతారు. అలాగే పాఠశాల పిల్లలకు దేశభక్తి దైవభక్తి హిందూ సనాతన ధర్మంపై అవగాహన కల్పిస్తున్నారు. 10 ఏళ్ల క్రితం వివేకానంద స్కూల్ దగ్గర రోడ్డు ప్రమాదంలో చేతులు కోల్పోయిన ప్రతాపరెడ్డిని ఐదు సంవత్సరాల క్రితం రావులపల్లి చెందిన మల్లేశ్వరి, గణేష్ నగర్ కు చెందిన వడ్డే విజయ్ విద్యార్థుల కాళ్లు చేతులు పోవడంతో వారికి అండగ నిలిచారు. ఇలాంటి నాయకుడు కౌన్సిలర్ గా గెలిస్తే ఊరు దశనే మారిపోతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున గురువారం రోజు శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయంలో బిజెపి పార్టీ అభ్యర్థిగా ఆర్.సతీష్ కుమార్ (నరేష్ కుమార్ )13 వా వార్డ్ లో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్ కి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చేవెళ్ల బీజేపీ పార్టీ ఇంచార్జ్ కె ఎస్ రత్నం బీజేపీ స్టేట్ పార్టీ కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి కి, రాములు గౌడ్ కి మరియు బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి కి, పరమేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షతులైతున్న ప్రజలు బీజేపీ పార్టీ కి ఈ మున్సిపల్ ఎన్నికలో విజయం అందిస్తారని తెలిపారు.

# నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో గుర్తించిన సమస్యలకు పరిష్కారానికి కృషి


**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**వాస్తవా తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /.** నియోజకవర్గ పరిధిలోని వార్డు 2 రసూల్ పుర కట్ట మైసమ్మ దేవాలయం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు మంచినీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న విషయం నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన బస్తీల పర్యటనలో తన దృష్టికి రావడంతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గురువారం నూతన పవర్ బోర్ వెల్ ను వేయించారు.తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపి తమ ప్రాంతంలో మంచినీటి ఎద్దడి పరిష్కారానికి పవర్ బోర్ వెల్ వేయిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ఆ ప్రాంత వాసులు ధన్యవాదాలు తెలపడంతో ఇది తన బాధ్యతగా భావిస్తానని నవ కంటోన్మెంట్ నిర్మాణమే మనందరి ధ్యేయం కావాలని ఎమ్మెల్యే వారితో చెప్పారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఉమాశంకర్, రసూల్ పుర ఏరియా ఇంజనీర్ కే కే.రెడ్డి , వార్డు 2 కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు

# అంబర్ పేట అలీకేఫ్- ఉప్పల్ నల్ల చెరువు వరకు రూ.160 కోట్లతో లింక్ రోడ్ నిర్మాణం

**- జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ- ఆమోదం**
**- సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపినా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**




**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం అంబర్ పేట అలీకేఫ్– ఉప్పల్ నల్ల చెరువు వరకు వరంగల్ జాతీయ రహదారికి కలుపుతూ మరో రహదారిని ఏర్పాటు చేయనున్నారు.
రూ.160 కోట్ల అంచనా వ్యయంతో పేస్–1 కింద పటేల్ నగర్ ఎస్టీపీ, డీ మార్ట్ మీదుగా ఉప్పల్ నల్ల చెరువు వరకు ఈ లింక్ రోడ్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు.మందుముల పరమేశ్వర్‌రెడ్డి నిర్విరామ కృషి తో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలపడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. భారీ బడ్జెట్ తో ఈ రహదారి ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఇతర ప్రభుత్వ పెద్దలకు, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ లకు భారీ షాక్



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** మున్సిపల్ ఎన్నికల వేల కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు భారీ షాక్ తగిలింది. మేడ్చల్ నియోజకవర్గం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలో ని సోమారం గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ కరుణకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, సీహెచ్. రమేష్, మాజీ ఉప సర్పంచ్ బలరాం, మాజీ వార్డ్ సభ్యులు ఆర్. కృష్ణ చంద్ర శేఖర్, అశోక్, బీజేపీ పార్టీ నుండి బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ చిర్ల యాదగిరి ముదిరాజ్, యాదగిరి, బాలేష్, శ్రీనివాస్ లతో పాటు 20 మంది కార్యకర్తలు మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, మాజీ గ్రంధాలయ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఈ కళాశాలలో ఘనంగా సంస్కృతి 2026 మ్యానేజ్ మెంట్ ఫెస్ట్



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల కేంద్రంలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ లో సంస్కృతి 2026 మ్యానేజ్ మెంట్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 29, 30 రెండు రోజుల పాటు ఈ ఫెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాస మూర్తి తెలిపారు. మొదటి రోజు ఉత్తమ విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా అచీవర్స్ అవార్డులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్యాంక్ ఆఫ్ బరోడా రీజినల్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ అందజేశారు. ప్రతి సంవత్సరం ఈ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త ప్రొఫీసర్ శ్రీకాంత్, పరిశోదన ప్రొఫీసర్ లక్ష్మీ కుమారి, విద్యార్థి వ్యవహారాల సమన్వయకర్త ప్రొఫీసర్ రాజ్ కుమార్ పిల్లే ప్రొఫీసర్లు పాల్గొన్నారు.

## 14 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోతారాజ్ రచన ధనరాజ్ నామినేషన్.



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీలో 14వ వార్డు నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా పోతారాజ్ రచన ధనరాజ్ గురువారం నామినేషన్ వేశారు. అంతకముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ర్యాలీగా స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం లో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాకలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో చేసిన సంక్షేమ పథకాలు, పార్టీ పై ఉన్న నమ్మకమే తమ గెలుపుకు నాంది అని అన్నారు. కౌన్సిలర్ గా సేవచేసే అవకాశం కల్పిస్తే అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## రెండవ రోజు శంకర్ పల్లి మున్సిపల్ పోరుకు 40 నామినేషన్ లు దాఖలు




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపల్ పోరుకు రెండవ రోజు 40 నామినేషన్లు దాఖలు అయ్యాయని సహాయక జిల్లా ఎన్నికల అధికారి యోగేష్ తెలిపారు. బిజెపి పార్టీ నుండి 6, కాంగ్రెస్ పార్టీ నుండి 18, బి ఆర్ ఎస్ నుండి 10, ఇండిపెండెంట్ లు 5, బహుజన ఇన్సాన్ పార్టీ( బి ఐ పి) నుండి ఒకరు మొత్తం 40 నామినేషన్ దాఖలు చేశారని ఎన్నికల అధికారి తెలిపారు.

## శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని నామినేషన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్ లను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ యోగేష్ గౌతమ్.



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గురువారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ యోగేష్ గౌతమ్ పట్టణంలోని నామినేషన్ సెంటర్ ను, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్లను పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్థానిక సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ ఐ లకు సూచించారు. ఆయన వెంట ఆయన వెంట సహాయ జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ యోగేష్, సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐలు ఉన్నారు.

## 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా సమతా కాశి రెడ్డి నామినేషన్ దాఖలు

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : :-**
మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీలో 6వ వార్డు నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా కొక్కొండ సమతా కాశిరెడ్డి గురువారం నామినేషన్ వేశారు. అంతకముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం లో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాకలు చేశారు. గత ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఒక్క ఓటు



తో ఓటమి చెందిన సమతా కాశిరెడ్డి ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికలలో ఓడిపోయినా నిరుత్సాహం చెందకుండా ప్రజా సేవకోసం మళ్ళీ పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ తమను ఆశీర్వదించి గెలిపిస్తారని దిమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో చేసిన సంక్షేమ పథకాలు, పార్టీ పై ఉన్న నమ్మకమే తమ గెలుపుకు నాంది అని అన్నారు. కౌన్సిలర్ గా సేవచేసే అవకాశం కల్పిస్తే అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టడానికే కేసీఆర్ కి సిట్ నోటీసులు

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తే ప్రజలు తిరస్కరిస్తారని గ్రహించి, ప్రజల ఏకాగ్రతను దెబ్బతీయడానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులకు సిట్ నోటీసులు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు తెరలేపిందని మనోహరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ పేర్కొన్నారు.దాంట్లో భాగంగానే కేటీఆర్ కి, హరీష్ రావు కి, సంతోష్ రావు కి సిట్ నోటీసులు ఇచ్చి వారిని విచారణకు పిలిచింది. కానీ ఈ విచారణకు ప్రభుత్వానికి అనుకున్నంత మైలేజ్ రాలేదని, ఇలా అయితే మున్సిపల్ ఎన్నికల్లో గట్టెక్కడం కష్టమని భావించి ఇప్పుడు ఏకంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి నోటీసులు అందజేసిందని, ఎన్నికలు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి చెమటలు పడుతున్నాయని, అందుకే డైవర్షన్ రాజకీయాల్లో భాగంగా ఏదో ఒక నోటీసులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు ఇవ్వడం, విచారణ పేరిట కాలక్షేపం



చేయడం, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల నుండి ప్రజల దృష్టిని మరల్చుడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని ప్రజలందరికీ అర్థమైందని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గత రెండు సంవత్సరాలుగా కాలక్షేపం చేస్తూ, తీరా ఎన్నికలు రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందని, మల్లొకసారి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైందని, ఈ రెండు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ఏ మున్సిపాలిటీలో కూడా నయా పైసా అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు పసిగట్టారని, ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించబోతున్నారని, అధికార కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధమయ్యారని మనోహరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ జోస్యం చెప్పారు.

# రాష్ట్రంలో పూర్తిగా కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- ముడుచింతల పల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో ముప్పు శ్రీనివాస్ రెడ్డి**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేశవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. నాగారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి. అందుకు ప్రతి కార్యకర్త తమ విధిగా మున్సిపాలిటీ ఎన్నికలలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. పార్టీ పటిష్టతకు రాష్ట్ర లో ఎక్కడికైనా వచ్చి ప్రచారం కార్యకర్తగా పాల్గొంటానని తెలిపారు.





ఈ ప్రచారం లో నాగారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు ,కార్యకర్తలు ప్రచారం లో పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్ కార్మికునీకి రావలసిన వేత్తనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలోని "గోల్డెన్ బర్త్ సెక్యూరిటీ సర్వీస్" కంపెనీ లో సెక్యూరిటీ ఓనర్ అశోక్ పాండే కాంటాక్ట్ లో సెక్యూరిటీ గాడ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, హేమంత్ తివారి, సెక్యూరిటీ కార్మికుడు, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... సెక్యూరిటీ గాడ్ హేమంత్ తివారి కి మే నెల రావలసిన గత సంవత్సరం 2025, లో మొత్తం 16000/- వేల" వేత్తనం ఇవ్వాల్సి ఉండగా గోల్డెన్ బర్త్ సెక్యూరిటీ సర్వీస్ ఓనర్ అశోక్ పాండే, వేత్తనం ఇవ్వకుండా సెక్యూరిటీ గార్డ్ కార్మికుని పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవాడు సెక్యూరిటీ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా



తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "గోల్డెన్ బర్త్ సెక్యూరిటీ సర్వీస్" ఓనర్ అశోక్ పాండే, దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ గార్డ్ హేమంత్ తివారి గత "సంవత్సరం మే నెల 16000/-" వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ హేమంత్ తివారి కి రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది... సెక్యూరిటీ కార్మికుడు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు..

# బి ఆర్ ఎస్ పార్టీ నుండి 14 వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న న్యాయవాది ఉపేందర్ రెడ్డి

**- వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి నామినేషన్ వేసిన ఉపేందర్ రెడ్డి**




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**
టిఆర్ఎస్ పార్టీ నుండి శంకర్ పల్లి మున్సిపల్ లోని 14వ వార్డు లో న్యాయవాది ఉపేందర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. గురువారం ఆయన వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు కారు గుర్తుకు



ఓటు వేసి తనను కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. 14వ వార్డులోని సమస్యలు నేను కౌన్సిలర్ గా గెలిస్తే తప్పకుండా తీరుస్తానని చెప్పారు. ఆయన వెంట పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు వచ్చారు.

# ఘట్కేసర్ సర్కిల్ లో పలు డివిజన్ ల డంపింగ్ యార్డ్ లను సందర్శించినా ఏసీపి టి.వినయ్ కృష్ణా రెడ్డి, డీసీపీ వాణి రెడ్డి

**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, ఐఏఎస్ ఈ రోజు ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని ప్రాథమిక డంపింగ్ యార్డ్ల సేకరణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక సేకరణ పాయింట్ల పనితీరును పరిశీలించి, ద్వితీయ సేకరణ (సెకండరీ పాయింట్లు) అంశంపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.డోర్ టు డోర్ స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరణను తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కడా కూడా జీవీపీ ( జి వి పి)



పాయింట్లు ఉండకుండా పూర్తిగా తొలగించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

అలాగే ఘట్కేసర్ సర్కిల్లోని అన్నోజి గూడ, నాగారం సర్కిల్ లలో డంపింగ్ యార్డు పరిశీలించి గణపదార్థాల సేకరణ, పరిశుద్య ఏర్పాట్లు మరియు ఏబీసీ (అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ) కేంద్రాన్ని కూడా సందర్శించి, అక్కడ అందుబాటులో ఉన్న వనరులను పునర్వినియోగం చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.నగర పారిశుద్య ప్రమాణాలు మెరుగుపడేలా ప్రతి స్థాయి లో సిబ్బంది సమన్వయంతో పనిచేసి, స్వచ్ఛత కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని టి. వినయ్ కృష్ణ రెడ్డి సూచించారు.

# అమృతాలయ ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి దుర్గారావు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గణేష్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవల సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన వెంకటేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, స్వామివారి కృప కటాక్షాలు, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో అందరూ సంతోషంగా ఉండాలని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆలయ కమిటీ వారు శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దుర్గారావు, వెంకటేష్ యా దవ్, నరసింహారెడ్డి, లింగం యాదవ్ మరియుఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పేకాటరాయుళ్లను అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

**- శంకరంపేట్ -ఏ పరిధిలోని మైసమ్మ గుడి వద్ద జూదం 8మందిని అరెస్ట్**

**- రూ.46,852 నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**వాసవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
మెదక్ జిల్లా శంకరంపేట్ (ఏ) మండలం పరిధిలోని మైసమ్మ గుడి వద్ద జూదం ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి 8మందిని అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు .ఆదేశాల మేరకు ఈ దాడి చేపట్టినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ ఆధ్వర్యంలో మైసమ్మ గుడి సమీపంలో బొమ్మా బోరుసు (జూదం) ఆడుతున్న వ్యక్తులపై దాడి చేశారు. ఈ దాడిలో 8మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 46,852 నగదు మరియు 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారు బాసరం కృష్ణ, హట్కారి బాజీరావు, కాంచరీ సత్యం, కలల్లి సాయగౌడ్, పెద్దపర్వాణి సంగమేష్, అవులుదగిరి లింగం, అశేల్లి యాదగిరి గా పోలీసులు గుర్తించారు. వారిని శంకరంపేట్ (ఏ) పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ప.మాట్లాడుతూ



జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి చర్యల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
గురువారం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్ లోని అమృతాలయం నందు గత మూడు రోజులుగా వైభవోపేతంగా నిర్వహిస్తున్న ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలి.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి బాపు, దుర్గారావు, మురళీ, నర్సింహారెడ్డి, భాస్కర్, నర్సింహా రావు, గణేష్ నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు వనం శ్రీనివాస్, సీనియర్ నాయకులు యాదగిరి, సంతోష్, సాయి, రామకృష్ణ, మధుకర్ రెడ్డి, నార్లకంటి బాలయ్య, పప్పి రెడ్డి సురేందర్ రెడ్డి, రమణా రెడ్డి, భగవాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజు ఎషబోయిన, కిరణ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వి ఎన్ ఆర్ పార్క్ కాపాడ్డానికి ఎడి సర్వే చేయాలి

**- ఆకుల సతీష్**



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణని ప్రతినిధి దుర్గారావు..**
నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ప్రగతి నగర్ సర్వే నెంబర్ 142 143 144 నందు మూడు ఎకరాల విస్తీర్ణం200 కోట్ల గల పార్క్ 2018 నుంచి గ్రామపంచాయతీ పార్కు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడమే కాకుండా నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడినంక కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొక్కలను పెంచడం కాకుండా పార్కును అభివృద్ధి చేయడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం లో మంత్రి స్థాయి వ్యక్తి మరియు అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, ఆర్డిఓ మల్లయ్య, ఏడిసర్వేయర్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ స్పీడు విద్యుత్ ప్రవేట్ కన్స్ట్రక్షన్ కి వాళ్లకి పార్కు స్థలం ప్రభుత్వ యు ఎల్ సి కాదని ప్రవేట్ స్థలమని తప్పుడు రిపోర్టు ఆధారంగా 2023 సెప్టెంబర్ లో పార్కును కబ్జర్వ్ చేసుకుని ఫెన్సింగ్ వేయగా, మేము పూర్తి ఆధారాలతో పలుమార్లు కలెక్టర్ కి హైడ్రా కి ఫిర్యాదు చేయగా ఇదే నెలలో హైడ్రాధికారులు వివిఎన్ఆర్ పార్క్ కబ్జా నుంచి విడిపించడమే కాకుండా పెన్సింగ్ వేసి రక్షించడం హర్షించదగిన పరిణామం, కానీ పార్క్ స్థలం ప్రభుత్వ భూమి అని మరియు పిఎన్ఆర్ కాలేజ్ స్కూల్ నందు సీలింగ్ భూమే కాకుండా సర్వే నెంబర్ 186 ప్రభుత్వ భూమి కూడా కలదు, హైకోర్టు ఉత్తర్వుల మేరకు గత 27వ తారీకు ఏడి సర్వే కాదేశించిన పిఎన్ఆర్ కాలేజీ స్కూల్ యాజమాన్యం సహకరించకపోవడంపై గురువారం అడిషనల్ కలెక్టర్ కి తక్షణమే పిఎన్ఆర్ కాలేజ్ ప్రభుత్వ భూమి మరియు సీలింగ్ భూమి ఆక్రమణ పై పూర్తిస్థాయిలో సర్వే చేయాలని, ఈ సర్వే ఆధారంగా వీఎన్నార్ పార్క్ స్థలం కూడా కాపాడడానికి ఆస్కారం ఉన్నందున తక్షణమే ఎడి సర్వే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేయడం జరిగింది. అంతే కాకుండా సర్వేనెంబర్ 78,80,82,83,90,95 బాచుపల్లి ప్రభుత్వ భూములు మైరాన్ మరియు క్యాండీర్ సంస్థల నిర్మాణంలో ఆక్రమించుకున్నారని తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని మరొక ఫిర్యాదు చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నగర్ కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని కెటీఆర్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. గురువారం ఉప్పల్ డివిజన్లోని కేటీఆర్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు రజిత పరమేశ్వర్ రెడ్డి తెలుసుకున్నారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి ,మరియు పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు.కాలనీలో సిసి రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.కేటీఆర్ నగర్ కాలనీలో సిసి రోడ్డు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్,ఏ ఈ రాజ్ కుమార్,కేటీఆర్ కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, నరసింహా ,కాంతారావు తిక్క రెడ్డి,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,సందీప్,భాస్కర్,సల్ల ప్రభాకర్ రెడ్డి,నరసింహ ప్రసాద్జగన్ పవన్ ఎండి నజీర్ హర్ జనార్ధన్ రెడ్డి రాధమ్మ సత్యమ్మ రేణుక పద్మ శారద శివకుమార్ బాలు నాగరాజు,కాంతారావు లక్ష్మణ నాగరాజు బక్కయ్య మల్లేశు ఐదారు గౌస్ భాయ్ అయ్యా పవన్ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలతో కలిసి ఎమ్మెల్యే మల్లారెడ్డి డ్యాన్స్

**- రాజబొల్లారం, రాజబొల్లారం తండా, ఘనపూర్ లో మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం**

**మేడ్చల్, వాస్తవ తెలంగాణ.**
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రాజ బొల్లారం, రాజ బొల్లారం తండా లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ర్యాలీలో మహిళలతో కలిసి మల్లారెడ్డి డ్యాన్స్ చేశారు. ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని రాజబొల్లారం 6వ వార్డు అభ్యర్థి సుగుణ రమేష్, రాజబొల్లారం తండా 4వ వార్డు అభ్యర్థి లీల చందర్, 5వ వార్డు అభ్యర్థి యాదమ్మ వెంకటేష్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని మల్లారెడ్డి కోరారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మోసపూరిత కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రతి గ్రామాల్లో తన సొంత నిధులతో రోడ్లు, గుడులు కట్టించాలని, అదే నమ్మకంతో మీకు సేవ చేస్తానని తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని తండావాసులు ఇది గుర్తుపెట్టుకోవాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి మూడు చైర్మన్ పీఠాలను కైవసం చేసుకోవడం పక్క అని ధీమా వ్యక్తం చేశారు. రాజబొల్లారం తండాలోని అసైన్డ్ భూములను గ్రామ కంఠం భూములుగా మార్చే భాద్యత నాదే అని మల్లారెడ్డి తండా వాసులకు హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చామకూర మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 14 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి గా పోతారాజ్ రచన ధన్ రాజ్ నామినేషన్ దాఖలు



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీలో 14వ వార్డు నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా పోతారాజ్ రచన ధనురాజ్ గురువారం నామినేషన్ వేశారు. అంతకముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం లో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాకలు చేశారు. గత కొన్ని ప్రజా సేవలో పనిచేస్తూ ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సేవకోసం పోటీ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తమను ఆశీర్వదించి గెలిపిస్తారని దిమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలలో చేసిన సంక్షేమ పథకాలు, పార్టీ పై ఉన్న నమ్మకమే తమ గెలుపుకు నాంది అని అన్నారు. కౌన్సిలర్ గా సేవచేసే అవకాశం కల్పిస్తే అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# ఉప ఎన్నికకు నేనేమీ భయపడను స్పీకర్ నోటీసుల వేళ దానం కీలక కామెంట్స్



**సికింద్రాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం కీలక దశకు చేరుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఎమ్మె ల్యేల అనర్హత వేటుపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మీడియా ముందుకు వచ్చి తన వాదనను వినిపించారు. స్పీకర్ కార్యాలయం నుంచి అందిన నోటీసులకు తన లీగల్ టీమ్ ఇప్పటికే అఫిడవిట్ రూపంలో వివరణ ఇచ్చిందని.. తనపై వస్తున్న అనర్హత ఆరోపణలను కొట్టివేయాలని కోరినట్లు ఆయన స్పష్టం చేశారు. అయితే తనను వ్యక్తిగతంగా హాజరుకావాలని స్పీకర్ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని.. ఒకవేళ పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని దానం స్పష్టం చేశారు.స్పీకర్‌కు సమర్పించిన వివరణలో దానం నాగేందర్ తనపై ఉన్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను బీఆర్ఎస్ పార్టీకి ఎన్నడూ రాజీనామా చేయలేదని, ఇప్పటికీ సాంకేతికంగా ఆ పార్టీ సభ్యుడినేనని తెలిపారు. 2024 మార్చిలో తాను కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరైన మాట వాస్తవమేనని అంగీకరిస్తూనే.. అది కేవలం వ్యక్తిగత హోదాలో మాత్రమేనని, దానిని పార్టీ మార్పిడిగా పరిగణించలేమని ఆయన సమర్థించుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కూడా తనను సస్పెండ్ చేయలేదని గుర్తు చేస్తూ.. కేవలం మీడియా కథనాల ఆధారంగా తనపై అనర్హత వేటు వేయాలని కోరడం సరికాదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాను ఉప ఎన్నికలకు భయపడబోనని.. ఏ నిర్ణయానికైనా సిద్ధమేనని కీలక కామెంట్స్ చేశారు.ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న జాప్యంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేస్తూ.. త్వరగా నిర్ణయం తీసుకో కపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇప్పటికే 10 మంది ఎమ్మెల్యేలలో ఏడుగురికి క్లీన్ చిట్ ఇచ్చారు. వారు పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ వారిపై పిటిషన్లను కొట్టేశారు. అయితే దానం నాగేందర్ కాంగ్రెస్ తరపున సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసిన రికార్డులు ఉండటంతో.. ఆయన విషయంలో స్పీకర్ ఎలాంటి తీర్పునిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 30న ఉదయం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దానం నాగేందర్ పిటిషన్‌పై తుది విచారణ చేపట్టనున్నారు. ఈ విచారణకు హాజరుకావాలని దానంతో పాటు ఫిర్యాదుదారులు కౌశిక్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డిలకు కూడా నోటీసులు అందాయి. మిగిలిన ఎమ్మెల్యేల విషయంలో పిటిషన్లు వీగిపోయినప్పటికీ.. దానం నాగేందర్, కడియం శ్రీహరిల వ్యవహారం ఇంకా పెండింగ్‌లో ఉంది. సుప్రీంకోర్టు నిర్దేశించిన గడువు సమీపిస్తున్న తరుణం లో.. ఈ నెల 30న వెలువడబోయే స్పీకర్ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసే అవకాశం ఉంది.

# ఖైరతాబాద్ ప్రజలే నా బలం పదవుల కోసం వెళ్లలేదు



**హైదరాబాద్, జనవరి 29:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈనెల 30న విచారణ జరపాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు.. పిటిషనర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో దానం మాట్లాడుతూ.. పదవుల కోసం తాను ఎక్కడికీ వెళ్లలేదని, విస్మరించారు కాబట్టే వదలాల్సి వచ్చిందని వివరించారు.'నేను ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలు నాకు సహకరిస్తారు. ప్రజలపై ఆధారపడే నా నిర్ణయాలు ఉంటాయి. ప్రజల ఆశీర్వాదంతోనే ఆరుసార్లు గెలిచాను. ఖైరతాబాద్ ప్రజలే నాకు బలం. సేవ చేయాలనే ఉద్దేశం తప్ప పదవుల కోసం నేనెప్పుడూ ఆలోచించలేదు. ఎంతవరకు అయితే అంతవరకు ఫైట్ చేస్తాను' అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.స్పీకర్ నోటీసులు తనకు అందలేదని.. పిటిషనర్‌కు నోటీసులు అంది ఉండవచ్చన్నారు దానం. ఉన్న విషయాలను జస్టిఫై చేసుకోవడానికి లీగల్ అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. స్పీకర్ ఏం అడుగుతారో దానికి సమాధానం చెబుతానని, ఆ ప్రశ్నల ఆధారంగా తన సమాధానాలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# వారికి జీహెచ్ఎంసీ హెచ్చరికలు ఫిబ్రవరి 28 వరకే ఛాన్స్ ఆతర్వాత భారీగా జరిమానా, నోటీసులు




**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కీలక ప్రకటన చేసింది. నగరంలో సుమారు లక్ష మందికి పైగా భవన యజమానులకు హెచ్చరికలు జారీ చేసింది. వీరంతా చాలా ఏళ్లుగా తమ ఆస్తుల విలువను తక్కువగా చూపించి, దాదాపు రూ.100 కోట్లకు పైగా ఆస్తి పన్ను ఎగవేసినట్లు జీహెచ్ఎంసీ గుర్తించింది. ఆగస్టు 2024 నుంచి డిసెంబర్ 2025 వరకు జరిగిన ఒక –ఆధారిత సర్వేలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సర్వేలో డ్రోన్ చిత్రాలు, హై–రిజల్యూషన్ మ్యాపింగ్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించారు. ఈ సర్వేలో ఆరు లక్షలకు పైగా ఆస్తులను పరిశీలించినట్లు అధికారులు ప్రకటించారు. వీరంతా సుమారు రూ. 100 కోట్లకు పైగా ఆస్తి పన్ను ఎగవేసినట్లు వెల్లడించారు.అలాంటి వారికి జీహెచ్ఎంసీ కీలక హెచ్చరిక జారీ చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆస్తిపన్ను ఎగవేతదారులు, తప్పుడు సమాచారంతో తక్కువ పన్ను కడుతున్న వారిపై బల్దియా దృష్టి సారించింది. వారికి పన్ను సవరించుకునే అవకాశాన్ని కల్పించేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి ఫిబ్రవరి నెలాఖరు వరకు అవకాశం కల్పించారు.మార్చి 1 నుంచి పన్ను సవరించుకోని వారిని గుర్తించి భారీ జరిమానాలు విధించాలని ఉన్నతాధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అలాంటి వారికి ఇంటికి వచ్చి నోటీసులు ఇస్తారని తెలిపారు. కనుక తప్పుడు లెక్కలు చూపుతున్న వారు, ఆస్తి పన్ను ఎగవేతదారులు అక్కడి వరకు తెచ్చుకోవద్దని.. యజమానులే ఆస్తి పన్నును సవరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.జీహెచ్ఎంసీ పరిధిలో చాలా మంది భవన యజమానులు అనుమతి పొందిన విస్తీర్ణం కంటే అదనంగా వినియోగిస్తున్నారు. కొందరు తక్కువ విస్తీర్ణం చూపి.. తక్కువ డబ్బులు చెల్లిస్తున్నారు. మరికొందరు బిల్ కలెక్టర్ల ప్రోత్సాహంతో తక్కువ పన్నును కడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా కమర్షియల్ విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్రేడ్ లైసెన్స్ చార్జీలను తక్కువగా రికార్డుల్లోకి ఎక్కించి అతి తక్కువ ఫీజును చెల్లిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే అధికారులు ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చే వరకు వేచి చూడకుండా యజమానులే స్వచ్ఛందంగా తమ ఆస్తి వివరాలను సవరించుకోవాలని, ఈ మేరకు జీహెచ్ఎంసీ ఆన్‌లైన్ పోర్టల్‌లోకి వెళ్లి 'సెల్ఫ్ అసెస్‌మెంట్' ఆప్షన్ ద్వారా సక్రమంగా ఆస్తిపన్నును చెల్లించేలా అధికారులు సూచిస్తున్నారు. గడువులోగా ఆస్తి పన్ను చెల్లింపు సక్రమంగా నిర్వహించకపోతే.. ఆ తర్వాత జీహెచ్ఎంసీ కఠిన చర్యలు తీసుకుంటుందని, భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తుందని తెలిపారు.

# విమానయానానికి భవిష్యత్ భేష్




**హైదరాబాద్ :** భారత్‌లో విమానయానానికి మంచి భవిష్యత్ ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. వింగ్స్ ఇండియా 2026 ఏవియేషన్ సమ్మిట్‌ను ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. విమాన విడిభాగాలు, ఉత్పత్తుల ఎగుమతుల్లోనూ మన కంపెనీలు సత్తా చాటాలని కోరారు. ఇందుకు అనువైన సానుకూల పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వ పరం గా అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ విషయంలో ప్రధాన అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగే సత్తా మన దేశానికి ఉందన్నారు.వేగంగా అభివృద్ధి: ప్రస్తుతం మన వైమానిక రంగంలో ఉన్నంత వృద్ధి రేటు మరే దేశంలోనూ లేదని రామ్మోహన్ నాయుడు చెప్పారు. పెరుగుతున్న ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దేశీయ విమానయాన కంపెనీలు ఇప్పటికే 1,500కు పైగా విమానాలకు బోయింగ్, ఎయిర్‌బస్, ఎంబ్రాయర్ కంపెనీలకు ఆర్డర్ పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీంతో దేశీయంగా వైమానిక ఉత్పత్తుల తయారీకి మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు. బోయింగ్, ఎయిర్‌బస్ కంపెనీలు ఇప్పటికే మన దేశం నుంచి ఏటా 200 కోట్ల డాలర్ల (సుమారు రూ.18,300 కోట్లు) విలువైన విమాన విడిభాగాలను దిగుమతి చేసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

# ఆ జిల్లా కలెక్టర్ షాకింగ్ నిర్ణయం పాఠశాల హెడ్మాస్టార్ సస్పెండ్



**ఆర్మూర్ :** మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన ఆర్మూర్ జెడ్పీ మహిళా హైస్కూల్ ప్రధానోపాధ్యా యురాలు వనజా రెడ్డిపై వేటు పడింది. ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైనందుకు గాను ఆమెను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వనజా రెడ్డికి ఆర్మూర్‌లోని 4, 5, 6 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బాధ్యతలు అప్పగించారు.ఎన్నికల వంటి అత్యంత కీలకమైన సమయంలో అధికారుల అనుమతి తీసుకోకుండా ఆమె విధులకు రాలేదు. ఈ విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారి, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలా త్రిపాఠి తీవ్రంగా పరిగణించారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ.. వనజా రెడ్డిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆమెపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు.మరోవైపు.. బాన్సువాడలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఇన్‌ఛార్జ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నామినేషన్లు సమర్పించవచ్చు. పోటీ చేసే అభ్యర్థి సదరు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ఓటరుగా ఉంటే సరిపోతుంది. అభ్యర్థిని ప్రతిపాదించే వారు మాత్రం కచ్చితంగా అదే వార్డు లేదా డివిజన్‌కు చెందిన ఓటరై ఉండాలి.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్లను ఆదేశించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్లు ఈ పర్యవేక్షణలో పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వనజా రెడ్డిపై తీసుకున్న తరహాలోనే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో భారీ ఎదురుకాల్పులు



**ఛత్తీస్‌గఢ్-తెలంగాణ :** సరిహద్దు ప్రాంతంలో గురువారం ఉదయం ఒక్కసారిగా తుపాకుల మోత మోగింది. బీజాపూర్ జిల్లాలోని పామెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య తీవ్రస్థాయిలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనతో సరిహద్దు గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు, భద్రతా బలగాలు అక్కడ గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ పోరులో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే, మృతుల సంఖ్యపై అధికారికంగా ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.కాల్పులు జరిగిన ప్రదేశం నుండి భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను, మావోయిస్టుల సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా పోలీసుల ఆధీనంలో ఉంది. గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఉన్నతాధికారులు పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తారని సమాచారం. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించారు.

# మేడారంలో మరో కీలక ఘట్టం పలువురు ప్రముఖులు రాక



**ములుగు, జనవరి 29:** ఆసియాలోనే అతి పెద్ద జాతరైన మేడారంలో వరుసగా కీలక ఘట్టాలు చోటు చేసుకుంటున్నాయి. సారలమ్మ బుధవారం గద్దెపైకి చేరుకోగా.. నేడు సమ్మక్క గద్దెనెక్కనున్నారు. ఇందుకోసం చిలకలగుట్ట నుంచి సమ్మక్క గద్దెపైకి రానున్నారు. ఈ నేపథ్యంలో భక్తజనం పులకించనుంది. సమ్మక్క రాకతో ఈ జాతర పరిపూర్ణం కానుంది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకోనున్నారు. మరోవైపు ఇప్పటికే ఈ జాతర సందర్భంగా మేడారం భక్తులతో కిక్కిరిసిపోయింది. పలువురు ప్రముఖులు..జాతర సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. గురువారం మేడారం విచ్చేయనున్నారు. మధ్యాహ్నం 2:00 గంటలకు ఆయన హెలికాప్టర్ ద్వారా అక్కడికి చేరుకోనున్నారు. ఈ జాతర ఏర్పాట్లు, భక్తుల కోసం సౌకర్యాలను ఆయన పరిశీలిస్తారు. అనంతరం వనదేవతలను డిప్యూటీ సీఎం భట్టి దర్శించుకుని.. మొక్కులు చెల్లిస్తారు. అలాగే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సైతం నేడు మేడారంలో వనదేవతలను దర్శించుకోనున్నా రు.ఈ నేపథ్యంలో మేడారంలో భారీగా పోలీసులు మోహరించారు. ఇక రాష్ట్ర రెవెన్యు శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. జాతర ఏర్పాట్లను స్వయంగా బైక్ నడుపుతూ పరిశీలించారు. జనవరి 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలిరానున్నారు.వనదేవత సమ్మక్క.. గురువారం గద్దెపైకి రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏర్పాట్లపై జిల్లాకు చెందిన మంత్రి సీతక్క ఇప్పటికే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

# కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమీలేదు ఫోన్ ట్యాపింగ్‌పై బీజేపీ ఎంపీ



**న్యూఢిల్లీ, జనవరి 29:** తెలంగాణ రాష్ట్రంలో స్కామ్‌లు వేగంగా పరిగెడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారని.. కానీ అమలు కావడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచినా, వైఫల్యాలను మెరుగుపరచడా నికి కాలయాపన చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కుంభకోణాలు, అవినీతి, మంత్రుల మధ్య గొడవలు రోజువారీ వార్తలుగా మారాయని లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రం స్కామ్‌లకు పరిశోధన కేంద్రంగా మారిందని ఆయన అన్నారు.కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రోజువారీ టీవీ సీరియల్‌గా మార్చారని, రోజుకో పేరును ప్రస్తావిస్తూ సిట్ పేరిట కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులను శిక్షించిన పాపాన పోలేదని ఎంపీ విమర్శించారు. తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందనే అనే భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి గేమ్ ఆడుతున్నాయని ఎంపీ ఆరోపించారు. మున్సిపాలిటీలలో కనీస సదుపాయాలు కల్పించడం లేదన్నారు. 106 మున్సిపాలిటీల అభివృద్ధికి ఎన్ని కోట్లు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం స్మార్ట్ సిటీ, పట్టణాల అభివృద్ధి కోసం పని చేస్తోందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. బీజేపీకి ఓటు వేస్తేనే ప్రోగ్రెస్ జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఒక వర్గాన్ని సంతోషపరచడం కోసమే పని చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ.. ఓ ఫెయిల్యూర్ నాయకుడు అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

## - భువన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు**

తెలంగాణ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారిని తన స్వగృహంలో మెదక్ యూత్ ఐకాన్ లీడర్ ఏలేశ్వరా భువన కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మెదక్ నుండి తన పార్టీ సింబల్ అయిన పులి గుర్తు పై నిలబడాలని మరియు నామినేషన్కు ఎవరైనా ముందుకు వస్తే తాను బీఫామ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. హైదరాబాదులో జరిగిన ఈ కార్యక్రమంలో భువన్ కుమార్ తో పాటు పార్టీ నాయకులు అశోక్ యాదవ్ మరియు జాగృతి సభ్యులు పాల్గొన్నారు. భువన్ కుమార్ తో పాటు మరికొందరికి మెదక్ పట్టణ మున్సిపాలిటీ లో కౌన్సిలర్ స్థానాల్లో నిలబెట్టుకోవాలని కవిత సూచించారు.

# గీతం యూనివర్సిటీ వద్ద వైసీపీ బృందం నిరసన





**విశాఖపట్నం, జనవరి 29:** గీతం యూనివర్సిటీ ఆధీనంలో ఉన్న 54.79 ఎకరాల భూమి క్రమబద్ధీకరణను వైసీపీ వ్యతిరేకిస్తోంది. గురువారం ఆ భూములను పరిశీలించేందుకు విశాఖపట్నంలోని వైసీపీ నేతల బృందం వెళ్లింది. ఈ బృందాన్ని మెయిన్ గేట్ వద్ద గీతం యూనివర్సిటీ భద్రతా సిబ్బంది అడ్డుకుంది. దీంతో ఆ బృందంలోని సభ్యులు యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద నిరసన చేపట్టారు. దాంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానిక పోలీసులు రంగంలోకి దిగి.. ఆ బృందాన్ని అక్కడ నుంచి తరలించేందుకు చర్యలు చేపట్టారు.గీతం యూనివర్సిటీ ఆధీనంలో ఉన్న 54.79 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కౌన్సిల్ తీర్మానాన్ని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను విశాఖపట్నంలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు స్థానికంగా ఆ పార్టీ నేతలు సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకోసం ఈ భూములు పరిశీలించేందుకు సదరు బృందం గురువారం గీతం యూనివర్సిటీ వద్దకు చేరుకుంది. ఆ బృందం యూనివర్సిటీలోకి వెళ్లేందుకు ప్రయత్నించింది. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని.. ఆందోళనకు దిగిన వైసీపీ నేతలను అరెస్ట్ చేసేందుకు సిద్ధమయ్యారు.

# ఏపీ లిక్కర్ కేసు ముగ్గురికి బెయిల్ మరో ఇద్దరికి షాక్




**అమరావతి, జనవరి 29:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులోనిందితుల బెయిల్ పిటిషన్లను ఏపీ హైకోర్టుకొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు(చెవిరెడ్డి అనుచరుడు)లకు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. అయితే.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి, ముప్పిడి అవినాశ్ రెడ్డి బెయిల్ పిటిషన్లను మాత్రమం న్యాయస్థానం కొట్టివేసింది.బెయిల్ వచ్చిన ముగ్గురికి కోర్టు పలు షరతులను విధించింది. ప్రధానంగా పాస్‌పోర్టులను మేజిస్ట్రేట్ కోర్టులో సమర్పించాలని, న్యాయమూర్తి అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. అదే విధంగా బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి కూడా పలు కీలక ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. ఈ షరతులకు సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది.ఇక ఈ కేసులో ఇప్పటికే ఐదుగురికి బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సెక్రెటరీగా ఉన్న ధనుంజయ్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప, రాజంపేట ఎంపీ అవినాశ్ రెడ్డి సహా మరొకరికి బెయిల్ వచ్చింది. తాజాగా మరో ముగ్గురికి కూడా బెయిల్ లభించింది. దీంతో ఈ కేసులో మొత్తం ఎనిమిది మందికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు వంద రోజుల తర్వాత సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు బెయిల్ ఇవ్వడంతో పాటు పలు షరతులను హైకోర్టు విధించింది.

# కాకినాడలో విషాదం ఆటో బోల్తా పడి చిన్నారి మృతి



**కాకినాడ, జనవరి 29 :** కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కేంద్రీయ విద్యాలయ స్కూల్ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటో.. రాయుడుపాలెం సెంటర్ వద్ద బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నాలుగో తరగతి చదువుతున్న ఐశ్వర్య అనే చిన్నారి తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆ చిన్నారిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ వార్త విన్న చిన్నారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ప్రమాద సమయంలో ఆటోలో మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు ఉన్నారు. మిగిలిన ఎనిమిది మంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన విద్యార్థులందరినీ మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ జీజీహెచ్()కు తరలించారు.అధికారుల స్పందన..సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్తే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. సామర్థ్యానికి మించి విద్యార్థులను ఆటోలో ఎక్కించడంపైనా ఆగ్రహం వ్యక్తమవుతోంది. స్కూల్ వాహనాల డ్రైవర్లు అతివేగాన్ని నియంత్రించాలని, పిల్లల భద్రత విషయంలో నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు.

# జగన్‌కు టీడీపీ ఎమ్మెల్యే చురకలు

**నంద్యాల, జనవరి 29:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టబోయే పాదయాత్రపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం శ్రీశైలంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలు చేస్తే.. చేసిన పాపాలు ఎక్కడికీ పోవంటూ వైఎస్ జగన్‌కు చురకలంటించారు. పాదయాత్ర చేసినా.. ఆ పాపాలు జగన్ వెంటే ఉంటాయన్నారు. ప్రజలకు ఏం తక్కువైందని మీరు పాదయాత్ర చేయబోతున్నారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమికి 164 సీట్లు వస్తే అందులో మీ కార్యకర్తలు కూడా తమకు ఓట్లు వేశారని అర్థం చేసుకోవాలని వైఎస్ జగన్‌కు సూచించారు.ఈ పాదయాత్ర ప్రజల కోసమా లేకుంటే కార్యకర్తల కోసమా చెప్పాలని జగన్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. టీటీడీ లడ్డులో కల్తీ నెయ్యిపై ఫైనల్ ఛార్జ్‌షీట్ సమర్పణ నేపథ్యంలో ఈ రోజు శ్రీశైలం ఆలయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు తొలగిపోవాలని మల్లిఖార్జున స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసినట్లు వివరించారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీశారు జగన్‌పై ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఫైర్




**విజయవాడ, జనవరి 29 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి పాపం జగన్‌దేనని ధ్వజమెత్తారు. శ్రీవారి లడ్డూలో కలిసిన కల్తీ నెయ్యిపై సిట్ ఇచ్చిన నివేదికతో కూటమి నేతల ఆధ్వర్యంలో గురువారం.. పటమటలంక రామాలయంలో శుద్ధి కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రావు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనూరాధ, జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.జగన్ క్షమాపణ చెప్పాలి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లడ్డూలో కల్తీ నెయ్యి కలిసిందని సిట్ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. జగన్ హయాంలో శ్రీవారి లడ్డూ ఎక్కువ రోజులు నిల్వ ఉండేది కాదని.. ఎందుకలా అవుతోందని చాలామంది తనను అడిగేవారని గుర్తుచేశారు. ఒక్క లడ్డూలోనే కాదని.. అన్నప్రసాదంలోనూ నాడు నాణ్యత లోపించిందన్నారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను జగన్ రెడ్డి దెబ్బతీశారని ఆగ్రహించారు. హిందువులకు అత్యంత పవిత్రమైన క్షేత్రం తిరుపతి అని.. అక్కడి లడ్డూనే కల్తీ చేయడమనేది మహా పాపమని ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లాది మంది హిందువులకు జగన్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారుహిందువుల మనోభా వాలు దెబ్బతిన్నాయి: గద్దె అనూరాధజగన్ హయాంలో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనూరాధ ధ్వజమెత్తారు. శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. ఎక్కడా పాలు కొనలేదు.. కానీ నెయ్యి ఎలా తయారైంది. అని ప్రశ్నించారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని సిట్ నివేదికలో ప్రస్తావించిందన్నారు. సిట్ నివేదికతో తాము ఆలయాల శుద్ధి కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. జగన్ హిందువులకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారామె.

# కెమికల్స్ వాడి శ్రీవారి లడ్డూ తయారు చేశారు జగన్ అండ్‌కోపై మంత్రి సత్యకుమార్ ధ్వజం



**ప్రకాశం, జనవరి 29 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో తిరుపతి లడ్డూను కల్తీ చేశారని.. ఆ పాపం జగన్ అండ్‌కోదేనని ధ్వజమెత్తారు. కోట్లాదిమంది భక్తులు ఆరాధించే తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారని సిట్ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. కెమికల్స్ ఉపయోగించి లడ్డూ తయారు చేశారని ఆగ్రహించారు. రూ.250 కోట్ల అవినీతి చేసిన వాళ్లని జైలుకు పంపితే దాన్ని రెడ్‌బుక్ రాజ్యాంగం అని ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.రప్పా రప్పా అన్న వాళ్లని వదిలేయాలి.ప్రకాశం జిల్లాలో మంత్రి సత్యకుమార్ గురువారం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియాతో మాట్లాడారు. తప్పు చేసిన వాళ్లని వదిలేయండి, రప్పా రప్పా అన్న వాళ్లని వదిలేయండి, తలలు ఎగరేసి నరుకుతామనే వాళ్లని ఉపేక్షించాలనేలా జగన్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వలన ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని స్పష్టం చేశారు.జగన్ మాటలు నవ్వువస్తోంది.'ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఓ వ్యక్తిగత విషయాన్ని వైసీపీ భూతద్దంలో చూపిస్తోందని మంత్రి సత్యకుమార్ దుయ్యబట్టారు. 'వ్యక్తిగత విషయాలను కూటమి ప్రభుత్వానికి రుద్దే ప్రయత్నం వైసీపీ చేస్తోంది. జగన్ మాటలు చూసి ఆయన అవగాహన రాహిత్యంపై నవ్వొస్తోంది. సొంత బాబాయ్‌కి గొడ్డలి పోటు వేసి గుండెపోటుగా నమ్మించాలని జగన్ చూశారు. సొంత చెల్లెలి మీదే తండ్రిని చంపిన కేసు మోపాలని చూశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి భూములు కొట్టేయాలని జగన్ చూశారు. సొంత ఖజానా నింపుకోవడం కోసం నాణ్యతలేని మద్యం అమ్మి ప్రజలు ప్రాణాలు తీయడం జగన్‌కి పాపంగా కనిపించడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా బాధ్యతలు విస్మరించి అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారు' అని మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు.జగన్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి..కదిరిలో ప్రైవేటు హాస్పిటల్లో గర్భిణీ మరణిస్తే హాస్పిటల్ మూసివేశామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. 'ప్రభుత్వ హాస్పిటల్‌లో మరణించినట్లుగా వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే జగన్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. వారానికి ఒకరోజు విజిటర్ పొలిటీషియన్ లా జగన్ ఏపీకి వచ్చి పోతున్నారు. జగన్‌కి ఇప్పటికే ప్రజలు గుణపాఠం చెప్పారు.. ఆత్మ విమర్శ చేసుకొని సరైన మార్గంలో రాకపోతే మీ రాజకీయ సమాధి మీరే కట్టుకున్నట్లే. ఏపీలో అమాయకులను మా ప్రభుత్వం అరెస్టు చేయలేదు. మద్యం కేసులో ఉన్నవాళ్లు, ప్రజల ప్రాణాలు తీసిన వాళ్లు అరెస్టయ్యారు. పోలింగ్ బూతుల్లోకెళ్లి గొడ్డలితో దాడులు చేసిన వాళ్లే అరెస్టయ్యారు' మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పర్యాటక రంగాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాం



**అనకాపల్లి జిల్లా, జనవరి 29 :** రాష్ట్ర పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గురువారం అనకాపల్లి జిల్లాలో అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనకాపల్లి ఉత్సవ్ నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం తీరంలో.. విద్యుత్ దీపాలు, బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, లైవ్ బ్యాండ్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా ఉన్నారు.వైభవంగా అనకాపల్లి ఉత్సవ్.అనకాపల్లి ఉత్సవ్‌ను ఈనెల 30, 31 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని హోం మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీలో పర్యాటక శాఖ అభివృద్ధి చెందుతోందని చెప్పుకొచ్చారు. గతంలోనూ విశాఖపట్నం ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.కార్నివాల్ ఏర్పాటు.స్థానిక కళాకారులకు ఈ ఉత్సవాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోం మంత్రి తెలిపారు. ఈ మేరకు ముత్యాలమ్మపాలెం తీరంలో అనేక కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. కొండకర్ల లోనూ వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని వివరించారు. అనకాపల్లిలో ఫ్లవర్ షో, క్రాకర్స్ షో, సంగీత విభావరి సహా కార్నివాల్‌నూ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. గజ ఈతగాళ్లను కూడా తీరంలో సిద్ధంగా ఉంచుతున్నామన్నారు.

# జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో దోచుకున్నారు



**విజయవాడ, జనవరి 29 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వారికి కేటాయించిన డబ్బులు ఇతర వాటికి ఉపయోగించారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో వల, తెప్ప ఏవీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. చిరిగిన వలను కుట్టు కోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆగ్రహించారు. జగన్ హయాంలో చాలా బకాయిలు పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు.మత్స్యకారుల కోసం సంక్షేమ పథకాలు.విజయవాడలో గురువారం ఏపీ ఫిషరీస్ ఛైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార సభ జరిగింది. ఏపీ ఆఫ్కాఫ్ ఛైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఫిషరీస్ సొసైటీ వృద్ధి చెందిన తీరుపై అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏపీలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. 2019కి ముందు చంద్రబాబు మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా సరిచేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.పాత బకాయిలను చెల్లిస్తున్నాం.పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందించే సహకారంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఛైర్మన్, డైరెక్టర్ అని కాకుండా అందరూ కలిసి మత్స్యకారులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బీసీల్లో ఉన్న అన్నికులాల వారు ఆర్థికంగా ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల వల్ల ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో మత్స్యకారుడు చనిపోతే వారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ 18 నెలల్లో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎంతో సాయం అందించిందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

# ఏసీబీ మెరుపు సోదాలు వాటిపై అధికారుల ఫోకస్




**అమరావతి, జనవరి 29 :** ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం మెరుపు సోదాలు జరిపారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే సమాచారంతో ఒకే రోజు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్లలో ఏకకాలంలో రైడ్స్ నిర్వహించారు. విజయనగరంలో ఓ హోంగార్డు, చిత్తూరు జిల్లాలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగులే లక్ష్యంగా ఈ సోదాలు కొనసాగుతున్నాయి.హోంగార్డు ఇంట్లో.విజయనగరం జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న హోంగార్డు ఎన్.శ్రీనివాస రావు ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి ఆయన ఆస్తుల చిట్టాను వెలికితీసే పనిలో పడ్డారు. విజయనగరం, విశాఖపట్నం జిల్లాలోని మొత్తం నాలుగు ప్రాంతాల్లో సోదాలు జరుగుతున్నాయి. శ్రీనివాసరావు నివాసంతో పాటు, ఆయన సన్నిహితులు, బంధువుల ఇళ్లలో కూడా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏసీబీ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఈరోజు తెల్లవారుజాము నుంచే రికార్డులను పరిశీలిస్తున్నాయి.గ్రేడ్-2 ఉద్యోగి ఆస్తులపై.మరో ఆపరేషన్‌లో భాగంగా.. రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గ్రేడ్-2 ఉద్యోగిగా పనిచేస్తున్న నల్లపోగు తిరుమలేశ్ ఇంటిపై ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఒక సాధారణ గ్రేడ్-2 ఉద్యోగి హోదాలో ఉండి, కోట్ల రూపాయల విలువైన ఆస్తులు సంపాదించారనే ఫిర్యాదులతో అధికారులు ఈ సోదాలు చేపట్టారు.రేణిగుంట, తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని మొత్తం ఐదు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు అధికారులు. ఏసీబీ ఏఎస్పీ విమలకుమారి నేతృత్వంలో మొత్తం ఐదు బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. తిరుపతిలో తిరుమలేశ్ నివాసంతో పాటు మరో రెండు ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి మండలం డీసీ పల్లెలోని ఆయన స్వగృహం, బంధువుల ఇళ్లలో అధికారులు పత్రాలను పరిశీలిస్తున్నారు.దాడుల వెనుక ప్రధాన కారణాలు..ఏపీలో అధికారుల అవినీతిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదుల ఆధారంగా ఏసీబీ అధికారులు చర్యలు చేపట్టారు. కింది స్థాయి నుంచి పైస్థాయి ఉద్యోగుల వరకు ఎవరినీ వదిలిపెట్టకుండా సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులు..జీతానికి మించిన విలాసవం తమైన జీవితం, స్థిరాస్తుల కొనుగోలుపై నిఘా ఉంచిన అధికారులు ఈ సోదాలు చేశారు. తమ పేరు మీద కాకుండా బంధువుల పేరు మీద ఆస్తులు రిజిస్టర్ చేసినట్లు ఏసీబీ అధికా రులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సోదాల్లో భాగంగా భారీగా నగదు, బంగారు ఆభరణాలు, భూములకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారంఅధికారుల తదుపరి చర్యలుప్రస్తుతం ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. స్వాధీనం చేసుకున్న పత్రాల విలువ, బ్యాంకు లాకర్ల వివరాలు, ఇతర బినామీ ఆస్తుల లెక్క తేలాల్సి ఉంది. సోదాలు పూర్తయిన తర్వాత ఎంత విలువైన ఆస్తులు పట్టుబడ్డాయనే విషయాన్ని ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించనున్నారు.అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ఏసీబీని మరింత బలోపేతం చేసింది. ఈ క్రమంలో జరిగిన ఈ మెరుపు దాడులు ప్రభుత్వ ఉద్యోగుల్లో వణుకు పుట్టిస్తున్నాయి. అక్రమంగా ఆస్తులు సంపాదిస్తే చట్టం నుంచి తప్పించుకోలేరని ఈ సంఘటనలు నిరూపిస్తున్నాయి.

# నేను ఇబ్బందుల్లో ఉంటే ఆ హీరో రూ. 45లక్షలు ఇచ్చాడు



కలెక్షన్ కింగ్, డైలాగ్ కింగ్ మోహన్ బాబు.. ప్రస్తుతం సహాయక పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తున్నారు. ఇటీవలే ఆయన కన్నప్ప సినిమాలో కీలక పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. తనదైన డైలాగ్ డెలివరీతో, యాక్షన్ తో 50ఏళ్లుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు మోహన్ బాబు. ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేసి మెప్పించారు, ఎన్నో విభిన్నమైన సినిమాలు చేశారు మోహన్ బాబు. ప్రస్తుతం నాని హీరోగా నటిస్తున్న ప్యారడైజ్ సినిమాలో విలన్ గా నటిస్తున్నారని తెలుస్తుంది. ఇటీవలే ఆయన పోస్టర్ ను విడుదల చేశారు మేకర్స్. విలన్ గా కెరీర్ మొదలు పెట్టిన మోహన్ బాబు ఆతర్వాత హీరోగా మారి సినిమాలు చేశారు. ఇక ఇప్పుడు మరోసారి విలన్ గా అలరించడానికి రెడీ అయ్యారు. ప్యారడైజ్ సినిమాలో మోహన్ బాబు పాత్ర నెగిటివ్ యాంగిల్ లోనే కాదు సినిమాలో కీలకంగా ఉంటుందని తెలుస్తుంది.రెండే రెండు సినిమాలు.. ఒకటి హిట్ రెండోది డిజాస్టర్..! ఒకోక్క మూవీకి రూ.7కోట్లు అందుకుంటున్న బ్యూటకాగా గతంలో మోహన్ బాబు ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర కామెంట్స్ చేశారు. మోహన్ బాబు, తన చిరకాల మిత్రుడు, సూపర్ స్టార్ రజినీకాంత్‌తో తనకున్న స్నేహబంధాన్ని, అలాగే తమ సినీ చరిత్రలో చెరగని ముద్ర వేసిన పెదరాయుడు చిత్రం విజయాన్ని గుర్తుచేసుకున్నారు. మోహన్ బాబు మాట్లాడుతూ.. 1995లో ఆయన నటించిన కొన్ని చిత్రాలు ఆశించిన విజయం సాధించకపోవడంతో ఆయన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారట. ఈ పరిస్థితిని రజినీకాంత్ తెలుసుకున్నారు. ఎటువంటి సమాచారం లేకుండానే నేరుగా రైలులో రాజమండ్రికి చేరుకున్నారని తెలిపారు మోహన్ బాబు. తన స్నేహితుడు వచ్చాడని మోహన్ బాబు ఆయన్ను కలుసుకోవడానికి వెళ్లారట. అక్కడ రజినీకాంత్ మోహన్ బాబును తనతో కార్లో ఎక్కించుకుని ఒక హోటల్‌కు తీసుకెళ్లి, ఒక ప్యాకెట్ ఇచ్చారని మోహన్ బాబు తెలిపారు.నా కూతురికి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని బ్రతిమిలాడా..! మూగ అమ్మాయి సినిమాల్లోకా అని అవమానించారుఅది తెరిచి చూడగా, అందులో రూ.45 లక్షల డబ్బు ఉంది. ఈ ఊహించని సహాయం గురించి మోహన్ బాబు ఆశ్చర్యం వ్యక్తం చేయగా, రజినీకాంత్ నువ్వు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నావని నాకు తెలుసు. నీ నెక్స్ట్ సినిమా గొప్ప విజయాన్ని సాధిస్తుంది. సినిమా విడుదలైన తర్వాత నాకు తిరిగి ఇచ్చేయ్ అని ధైర్యం చెప్పారు. ఈ సంఘటన రజినీకాంత్ ఉదార స్వభావాన్ని, స్నేహం పట్ల ఆయన నిబద్ధతను తెలియజేస్తుందని మోహన్ బాబు అన్నారు. తమ స్నేహంలో ఎలాంటి ఆశలు, అంచనాలు లేవని, కేవలం ఆప్యాయత, ప్రేమ మాత్రమే ఉన్నా యని, ఇది సినిమా పరిశ్రమలో చాలా అరుదని మోహన్ బాబు అన్నారు.

# సినిమాలో ఆయన కూడా ఉన్నాడు కానీ ఎడిటింగ్‌లో తీసేశాం ఆడియన్స్‌కు షాక్ ఇచ్చిన అనిల్



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ సంక్రాంతి కానుకగా విదులైన ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవితో పాటు విక్టరీ వెంకటేష్ కూడా నటించారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా థియేటర్స్ లో దుమ్మురేపింది. సుమారు రూ. 400కోట్ల వరకు గ్రాస్ వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో మెగాస్టార్ వింటేజ్ లుక్ లో కనిపించి మెప్పించారు. మెగాస్టార్ వింటేజ్ లుక్స్ మాత్రమే కాదు ఆయన కామెడీ టైమింగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయం సాధించడంతో చిత్రయూనిట్ తో పాటు మెగా అభిమానులంతా ఆనందంలో తేలిపోతున్నారు.రెండే రెండు సినిమాలు.. ఒకటి హిట్ రెండోది డిజాస్టర్..! ఒకోక్క మూవీకి రూ.7కోట్లు అందుకుంటున్న బ్యూటీఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో దర్శకుడు అనిల్ రావిపూడి క్రేజ్ మరింత పెరిగిపోయింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఒక హీరో కోసం కథ రాసేటప్పుడు ఆయనపై పూర్తి ప్రేమ, అభిమానం ఉండాలని, అప్పుడే కథ సహజంగా, అద్భుతంగా వస్తుందని అన్నారు. చిరంజీవి లాంటి స్టార్ హీరో కోసం కథ రాసేటప్పుడు ఈ సూత్రాన్ని పాటించానని ఆయన పేర్కొన్నారు. మన శంకర వరప్రసాద్ సినిమాలో హీరో ఎంట్రీ గురించి మాట్లాడుతూ.. మొదట యాక్షన్ ఎపిసోడ్‌తో కథను ఓపెన్ చేయాలని అనుకోలేదని, బట్టలు ఆరేసుకునే వరప్రసాద్‌ను ఒక ఆంటీతో గొడవపడే సీన్‌తోనే పరిచయం చేయాలని ముందే అనుకున్నా.. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా యాక్షన్ ఓపెనింగ్ అనేది కామన్, దాన్ని బ్రేక్ చేసి ఒక సాధారణ విడాకులు తీసుకున్న భర్త దైనందిన జీవితాన్ని చూపించడం ద్వారా ప్రేక్షకులకు ఆయన పాత్రను పరిచయం చేయాలనుకున్నా.. ఆ తర్వాత నుంచే చిరంజీవి గారి మాస్ యాంగిల్, హీరోయిజం ఎలివేట్ చేశామని అనిల్ తెలిపాడు.నా కూతురికి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని బ్రతిమిలాడా..! మూగ అమ్మాయి సినిమాల్లోకా అని అవమానించారుఅంతేకాకుండా సినిమాలో ఋఎం గణేష్‌తో చిత్రీకరించిన ఒక ఓ ఎపిసోడ్‌ను సినిమా నుంచి తొలగించినట్లు అనిల్ రావిపూడి తెలిపారు . రాసినప్పుడు, తీసినప్పుడు బాగానే అనిపించినా, ఎడిటింగ్ లో చూసినప్పుడు అది అనవసరంగా అనిపించిందని, కథా ఫ్లో డిస్టర్బ్ చేస్తోందని అనిపించింది. ఈ 6-7 నిమిషాల నిడివి గల సన్నివేశాన్ని తొలగించడం వల్ల సినిమాకు మంచి వేగం వచ్చిందని, చిరంజీవి గారు ఒక్కే అన్నారని అనిల్ తెలిపాడు. అలాగే సినిమా షూటింగ్ అంతా సజావుగా సాగిందని.. ప్రతిరోజు ఓ పండగలా జరిగిందని అనిల్ తెలిపాడు.



# స్టేజ్‌పై అందరూ చూస్తుండగానే అవమానించారు

పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రముఖ నటి, టీఎంసీ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి పోలీసులను ఆశ్రయించింది. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని ఒక జిల్లాలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు వేదికపైనే తనను వేధించారని, తన కార్యక్రమం బలవంతంగా ఆపారని, అందరి ముందు అవమానించారని నటి మిమి చక్రవర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని నయాగ్రామ్‌లోని బోంగాన్ నగరంలో ఇటీవల ఒక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. మిమి చక్రవర్తిని అతిథిగా ఆహ్వానించారు. అయితే నటి మిమి ప్రదర్శన ఇస్తుండగా వేదికపైకి ఎక్కిన నిర్వాహకులలో ఒకరైన తన్మయ్ శాస్త్రి, ప్రదర్శనను ఆపమని ఆమెను బలవంతంగా కిందకు దించాడు. 'ఆపు, ఇక్కడి నుండి వెళ్లిపో' అని పరుషంగా మాట్లాడాడని మిమీ ఫిర్యాదులో పేర్కొంది.అయితే షో నిర్వాహకులు మాత్రం వేరే విషయం చెబుతున్నారు. పోలీసులు స్టేజ్ షోకు అర్ధరాత్రి 12 గంటల వరకు మాత్రమే అనుమతి ఇచ్చారు. నటి దాదాపు గంట ఆలస్యంగా షోకి రావడమే కాకుండా, వేదికపై చాలా సమయం కూడా తీసుకుంది. పోలీసు నిబంధనల కారణంగా షో ఆపమని నటిని కోరినట్లు వారు తెలిపారు. నిర్వాహకులు కూడా తాము ఎలాంటి హింసకు పాల్పడలేదని లేదా నటితో అవమానకరమైన రీతిలో ప్రవర్తించలేదని చెప్పారు. బదులుగా, నటి బౌన్సర్లు మాతో అనుచితంగా ప్రవర్తించారని వారు వాపోయారు.సినిమాలకు దూరంగా ఉన్న ఈ టాలీవుడ్ హీరోయిన్‌ను గుర్తు పట్టారా?అయితే ఈ ఘటనపై నటి మిమి చక్రవర్తి ఒక ఇమెయిల్ ద్వారా బొంగాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కూడా దర్యాప్తు ప్రారంభించారు. అంతేకాదు ఈ సంఘటన గురించి సోషల్ మీడియాలో కూడా పోస్ట్ చేసిందీ నటి. అయితే దీనిపై నెటిజన్లు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. కొందరు ఆమెకు సపోర్టుగా నిలుస్తుంటే మరికొందరు మాత్రం నెగెటివ్ కామెంట్స్ పెడుతున్నారు. మిమి చక్రవర్తి బెంగాలీ చిత్ర పరిశ్రమలో చాలా ప్రజాదరణ పొందిన నటి. మాజీ టీఎంసీ ఎంపీ కూడా. బెంగాలీ చిత్రాలతో పాటు, మిమి ఒక బాలీవుడ్, బంగ్లాదేశ్ చిత్రాల్లోనూ మిమి నటించింది.

# మూవీ లవర్స్‌కు బంపరాఫర్ ఓం శాంతి శాంతి శాంతిః



నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' . ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా శుక్రవారం (జనవరి 30) విడుదల కానుంది. గురువారం (జనవరి 29) సాయంత్రం ప్రీమియర్స్ పడనున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఒక బంపరాఫర్ ను ప్రకటించించింది. ఒక టికెట్ కొంటే మరొటి ఉచితంగా పొందచ్చని తెలిపింది. అయితే కేవలం దంపతులకు మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుందని కండిషన్ పెట్టింది. మరోవైపు తక్కువ ధరకే ఈ సినిమాని చూసేలా రెగ్యులర్ షో టికెట్లపై చిత్ర బృందం ఇప్పటికే ఆఫర్ ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.99 ప్లస్ జీఎస్టీ, మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 ప్లస్ జీఎస్టీతో కలిపి టికెట్ ధరలను నిర్ణయించింది. ప్రస్తుతానికి.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియర్స్ ప్రదర్శించనున్న థియేటర్ల జాబితాను వెల్లడించింది. ఆ థియేటర్ల వివరాలివీ.ఏషియన్ ముక్త సినిమాస్: అగనంపూడి (విశాఖపట్నం)వీపీసీ: అమలాపురంమినీ రేవతి: మచిలీపట్నగౌతమి: అనంతపురంకాగా మలయాళం బ్లాక్ బస్టర్ మూవీ 'జయ జయ జయ జయహే' కు రీమేక్‌గా 'ఓం శాంతి శాంతి శాంతిః' సినిమా రూపొందినట్లు తెలుస్తోంది. అయితే తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా కొన్ని మార్పులు చేర్పులు చేశారని పిస్తోంది. అహంకారం కగిలిన కోపిష్టి భర్తకు భార్య ఎలా బుద్ధి చెప్పిందన్న కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గోదావరి జిల్లాల బ్యాక్ డ్రాప్ లో హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్టైనర్ గా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'ఓం శాంతి శాంతి శాంతిః' సినిమాకు ఏఆర్ సజీవ్ దర్శకత్వం వహించారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. జై క్రిష్ సంగీతం సమకూర్చారు.

# శృతి హాసన్ ఇంకా వివాహం చేసుకోకపోవడానికి కారణం ఇదేనా



అందాల ముద్దుగుమ్మ శృతి హాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ జనవరి 28,1986లో జన్మించింది. నేడు ఈ బ్యూటీ బర్త్ డే. 39 నుంచి 40వ వసంతంలోకి అడుగు పెడుతుంది. ఈ క్రమంలోనే ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.శృతి హాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అనగనగా ఒక రాజు సినిమాతో తెలుగు వెండితెర పైకి అడుగు పెట్టి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. మొదట్లో ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ అవ్వడంతో ఐరన్ లెగ్ అంటూ అనేక వార్తలు వచ్చాయి.శృతి హాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అనగనగా ఒక రాజు సినిమాతో తెలుగు వెండితెర పైకి అడుగు పెట్టి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. మొదట్లో ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాలన్నీ డిజాస్టర్ అవ్వడంతో ఐరన్ లెగ్ అంటూ అనేక వార్తలు వచ్చాయి.కానీ గబ్బర్ సింగ్ మూవీ ఈ చిన్నదాని కెరీర్‌ను మలుపు తిప్పిందనే చెప్పాలి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ మూవీలో నటించి మొదటి సారి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీ తర్వాత వరసగా హిట్స్ అందుకుంటూ.. లక్కీ హీరోయిన్‌గా మారిపోయింది.కానీ గబ్బర్ సింగ్ మూవీ ఈ చిన్నదాని కెరీర్‌ను మలుపు తిప్పిందనే చెప్పాలి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ మూవీలో నటించి మొదటి సారి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీ తర్వాత వరసగా హిట్స్ అందుకుంటూ.. లక్కీ హీరోయిన్‌గా మారిపోయింది. అంతేకాకుండా టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా కొన్ని రోజుల పాటు తన హవా కొనసాగించింది. ఇక ప్రస్తుతం ఈ బ్యూటీకి ఎక్కువగా అవకాశాలు రావడం లేదు. వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని, తన నటనతో అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక సినిమాల పరంగా ఎలా ఉన్నా, ఈ బ్యూటీ నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉండేది. ముఖ్యంగా ఈ బ్యూటీ లవ్ ట్రాక్స్ చాలానే ఉన్నాయని చెప్పాలి.అంతేకాకుండా టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా కొన్ని రోజుల పాటు తన హవా కొనసాగించింది. ఇక ప్రస్తుతం ఈ బ్యూటీకి ఎక్కువగా అవకాశాలు రావడం లేదు. వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని, తన నటనతో అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక సినిమాల పరంగా ఎలా ఉన్నా, ఈ బ్యూటీ నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉండేది. ముఖ్యంగా ఈ బ్యూటీ లవ్ ట్రాక్స్ చాలానే ఉన్నాయని చెప్పాలి.చివరగా 2021లో శంతను హజారికాతో డేటింగ్ చేస్తున్నట్లు తానే స్వయంగా చెప్పింది. దీంతో వీరు త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారంటూ అనేక వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. కానీ చివరకు వారు బ్రేకప్ చెప్పుకొని వారి వారి కెరీర్ పై ఫోకస్ పెట్టారు.చివరగా 2021లో శంతను హజారికాతో డేటింగ్ చేస్తున్నట్లు తానే స్వయంగా చెప్పింది. దీంతో వీరు త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారంటూ అనేక వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. కానీ చివరకు వారు బ్రేకప్ చెప్పుకొని వారి వారి కెరీర్ పై ఫోకస్ పెట్టారు.ఇక దీని తర్వాత శృతి హాసన్ ఎప్పుడూ ప్రేమ, పెళ్లి గురించి మాట్లాడలేదు. అయితే ఆమె బర్త్ డే సందర్భంగా శృతి హాసన్ గతంలో పెళ్లిపై చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాను గతంలో తనకు పెళ్లి అనే వ్యవస్థపై నమ్మకం లేదు అని వ్యక్తిగత స్వేచ్ఛ కోరుకుంటాను, వివాహం చేసుకోవడం భయం, ఒంటరిగా ఉండటమే చాలా ఇష్టం అని తెలిపింది. దీంతో ఈ బ్యూటీ ఇంకా పెళ్లి చేసుకోకపోవడానికి కారణం ఇదేనేమో అంటూ గతంలో ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.ఇక దీని తర్వాత శృతి హాసన్ ఎప్పుడూ ప్రేమ, పెళ్లి గురించి మాట్లాడలేదు. అయితే ఆమె బర్త్ డే సందర్భంగా శృతి హాసన్ గతంలో పెళ్లిపై చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాను గతంలో తనకు పెళ్లి అనే వ్యవస్థపై నమ్మకం లేదు అని వ్యక్తిగత స్వేచ్ఛ కోరుకుంటాను, వివాహం చేసుకోవడం భయం, ఒంటరిగా ఉండటమే చాలా ఇష్టం అని తెలిపింది. దీంతో ఈ బ్యూటీ ఇంకా పెళ్లి చేసుకోకపోవడానికి కారణం ఇదేనేమో అంటూ గతంలో ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

# పాన్ ఇండియా కాదు ఒక్క లాంగ్వేజ్‌లోనే విడుదలై రూ.1000 కోట్లు వసూలు చేసి హిస్టరీ




కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఒక సినిమా మాత్రం ఈ ట్రెండ్‌ను పూర్తిగా తిరగరాసింది. ఇది ఇతర భాషల్లో డబ్ అవ్వలేదు, ఐదు భాషల్లో ప్రమోషన్లు చేయలేదు. కేవలం తన మాతృభాషలో మాత్రమే విడుదలై ఏకంగా 1000 కోట్ల క్లబ్‌లో చేరిపోయింది. ఇండియన్ సినిమా చరిత్రలో ఇదొక పెను సంచలనం. ఏ హీరోకైనా, ఏ దర్శకుడికైనా ఇది అందని ద్రాక్ష లాంటి రికార్డ్. అసలు ఆ సినిమా ఏంటి? పాన్ ఇండియా విడుదల లేకుండానే అన్ని కోట్లు ఎలా వచ్చాయిసాధారణంగా వెయ్యి కోట్లు అంటే అన్ని రాష్ట్రాల్లోని వసూళ్లు కలిపి ఉంటాయని మనం భావిస్తాం. కానీ రణ్?వీర్ సింగ్, సారా అర్జున్, అక్షయ్ కన్నా ప్రధాన పాత్రల్లో నటించిన 'ధురంధర్' సినిమా మాత్రం ప్రాంతీయ భాషా సినిమా సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పింది. మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ లేకపోయినా, కథలో బలం ఉంటే ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని నిరూపించింది. ఈ సినిమా సాధించిన వసూళ్లు చూసి ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న అగ్ర దర్శకులు కూడా ఆశ్చర్యపోతున్నారు. ఒకే భాషలో ఇంత పెద్ద మొత్తం రాబట్టడం అంటే అది మామూలు విషయం కాదు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794